నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | ఫిబ్రవరి 28, 2024 | www.navatelangana.com

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం :శివకాంత్

నవ తెలంగాణ-మిడ్జిల్



ప్రజలందరి సహకారంతో పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఆదివారం నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్ డాక్టర్ శివకాంత్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు వైద్య సిబ్బందికి ,పోలియో చుక్కలపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాలలో మూడు రోజులు జీరో నుండి ఐదు సంవ త్సరాలు పిల్లలందరికీ పోలిచుక్కలు చేయాలని తెలిపారు.కార్యక్రమంలో హెల్త్ సూప ర్వైజర్లు మరియమ్మ, హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య, జంగయ్య ఏఎన్ఎంలు , రాజేశ్వరి, తిరుపతమ్మ ,పారిజాత, గీత, అంగన్వాడి టీచర్లు రాణి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకల పంపిణీ

నవతెలంగాణ- మహమ్మదాబాద్



గత మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన మండల కేంద్రానికి చెందిన నీరటి మహేష్... రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. మంగళవారం తోటి స్నేహితులు మండల కేంద్రంలో ఉన్నటువంటి అంగన్వాడీ సెంటర్లో నిరుపేద విద్యార్థులకు మహేష్ జ్ఞాపకార్థంగా పలుకలు,నోట్ బుక్స్,పెన్నులు విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఊరటి శివకుమార్,రాజశేఖర్,చందు గౌడ్,గుళ్ళ రవి కుమార్,కుమార్ యాదవ్,బస్వంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టైలర్ల సంఘం మండల అధ్యక్షులుగా నరసింహ

నవ తెలంగాణ- మిడ్జిల్



టైలర్ సంఘం మండల అధ్యక్షులుగా వాడియాల గ్రామానికి చెందిన పి.నరసింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్యదర్శి ఎండి సద్దాం, కోశాధికారి రవి, కార్యదర్శులు రాములు, నజీర్, సభ్యులు జంగయ్య ,ప్రశాంత్, హుస్సేన్ ,రమేష్ ,యాదయ్య,తిరుపతయ్య,సలీం,ఆంజనేయులు ,సురేందర్, జహంగీర్, శ్రీనివాసులు,రమేష్, ఆచారి ,బాలస్వామి, సంజీవరెడ్డి ,శ్రీనివాసులు, తిరుపతయ్యల నుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ మల్లు రవికి ఇవ్వాలి

- టీపీసీసీ ఆర్గనైజర్ కార్యదర్శి రాములు



నవతెలంగాణ- మిడ్జిల్

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నా లేకున్నా పార్టీ సిద్ధాంతాల కోసం 50 సంవత్సరాల నుండి కష్టపడి పనిచేస్తూ కార్యకర్తలకు అందరికీ అండగా నిలిచిన నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ టికెట్ డాక్టర్ మల్లు రవికి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజర్ కార్యదర్శి రాములు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ అధిష్టాన్ని కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వస్పుల ప్రవీణ్ కుమార్ స్వగ్రామంలో నరసింహులుతో కలిసి మంగళవారం నవతెలంగాణతో మాట్లాడారు.ఎప్పుడు ప్రజలలో ఉండి ఆపదలో కార్యకర్తలకు అండగా ఉంటూ పిలిస్తే పలికే మల్లురవి ఎంపీ టికెట్ ఇవ్వాలి అధిష్టానం కోరారు. గత యాభై సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ కి కృషి చేసిన వ్యక్తి పార్టీ కష్టాల్లో ఉన్నపుడు కూడా పార్టీకి సేవా చేసిన కుటుంబా వారిది అని తెలిపారు కావున నాగర్ కర్నూల్ ఎంపీగా ఉన్నప్పుడు ఆ పార్లమెంటు గ్రామాలు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. నగర్ కర్నూల్ లో అందరికి సూపరిచితుడు ప్రజల మెప్పు పొందిన వ్యక్తి మల్లు రవి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల నుంచి అధికారంలో లేనప్పుడు పార్టీ కార్యకర్తలను అండగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పనిచేసే నాయకులను గుర్తించి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నిజమైన నాయకులకు టికెట్లు ఇస్తే గెలుపు పుచ్చుకున్న బాధ్యత కార్యకర్తలని తెలిపారు. వారి వెంబడి అరేళ్ళ యాదయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ నాయకులు, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

శివాలయ నవగ్రహా ప్రతిష్టాపన



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని చోక్కంపెట్ గ్రామంలో ఉమ లింగేశ్వర, శివాలయ, నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శివాలయంలో గణపతి పూజ, పుణ్యహవాచనం, పంచగవ్యప్రాశన రక్షాబంధనము. ఆచార్యాది రుత్విక్ వరుణం, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ మహోత్సవంలో బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి మొదటగా గణపతి పూజ చేశారు.అనంతరం అభిమన్యు రెడ్డి స్వయంగా వెళ్లి గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఉపఎన్నికకు

నోటిఫికేషన్

- మార్చి 28న జరిగే ఎన్నికకు 4న నోటిఫికేషన్ విడుదల
- తెలంగాణ ఉద్యమకారులను వదిలి మన్నె జీవన్ రెడ్డికి ఎమ్మెల్సీగా ఇచ్చే అవకాశం
- ఒకే సామాజిక వర్గానికి పదవులంటూ విమర్శలు
- బాలాజీ సింగ్ ఠాకూర్ కు అవకాశం ఇవ్వాలి : ప్రజలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పడిన ఎమ్మెల్సీ ఖాళీ స్థానాన్ని పార్టీ చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి 28న జరిగే స్థానిక ప్రజాప్రతినిధుల కోటా ఉప ఎన్నికకు మార్చి 4న నోటిఫికేషన్ వెలువలనుంది. అదే రోజు నామినేషన్ల ప్రక్రియ మొదలుకానుంది. ఎన్నికల్లో కాంగ్రెస్ తన అభ్యర్థిని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని ఎలా ప్రకటిస్తారంటూ పలువురు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా వనపర్తి మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డిని నియమించారు. బీసీలలో అనేకమంది అర్హులు ఉన్నప్పటికీ వీరికి అన్యాయం జరుగుతుందని పలు పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి







మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక మార్చి 28న జరగనున్నది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూలు విడుదల చేసింది. ఉప ఎన్నిక నిర్వహణ కోసం మార్చి 4న నోటిఫికేషన్ వెలువడనున్నది. అదే రోజున నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభమవుతుంది. నామినేషన్లను దాఖలు చేయడానికి మార్చి 11డెడ్‌లైన్ ఉంటుందన్నారు. ఉప సంహరించుకోడానికి మార్చి 14 తుది గడువు అని పేర్కొన్నది. పోలింగ్ మార్చి 28న జరగనున్నదని, ఓట్ల లెక్కింపు ఏప్రిల్ 2న ఉంటుందని ఆ షెడ్యూలులో ఎన్నికల సంఘం పేర్కొన్నది. ఇప్పటివరకూ ఆ స్థానానికి ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నుంచి పోటీ చేసి గెలవడంతో రాజీనామా చేశారు. ఆ కారణంగా ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడానికి ఇప్పుడు ఉప ఎన్నిక అనివార్యమైంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మూడవసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికే అవకాశాలు ఇస్తుందనే విమర్శలు ఉన్నాయి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా రంగ స్థానాలను ఎస్సీలకు రిజర్వ్ చేశారు. 12 స్థానాల్లో కాంగ్రెస్ ఒక స్థానానికి మాత్రమే బీసీలకు అవకాశం ఇచ్చారు. మిగతా 11 స్థానాలలో రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించారు.. ఇప్పుడున్న నాలుగు ఎమ్మెల్సీలలో సైతం గోరటి వెంకన్న తప్ప మిగతా వారంతా అగ్రవర్ణాలకు చెందినవారే. ఇప్పుడు కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో ఎమ్మెల్సీగా ఆయన రాజీనామా చేశారు. ఈ స్థానం సైతం రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. మహబూబ్నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి సోదరుని కుమారుడు మన్య జీవన్ రెడ్డికి అవకాశం వస్తుందని చర్చ జరుగుతుంది. పార్టీలో ఇంకా చేరిన వ్యక్తికి ఎలా అవకాశాలు ఇస్తారనే విమర్శలు వస్తున్నాయి. తెలంగాణ ఉద్యమ కాలంలో సొంత ఆస్తులు అమ్మి ఉద్యమాన్ని నడిపిన బాలాజీ సింగ్ లాంటి వారికి అవకాశం ఇవ్వాల్సి ఉంది. నూటికి 93 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అవకాశం ఇవ్వకపోతే వారి ఆగ్రహానికి గురికాక తప్పదు. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో సైతం బాలాజీ సింగ్ ఠాగూర్ కల్వకుర్తి నుండి బరిలో ఉంటానని చెప్పారు. అయితే అధిష్టానం మెప్పించి కసిరెడ్డి నారాయణరెడ్డి కి ప్రచారం చేయండి మరో అవకాశం మీకు కల్పిస్తామని నచ్చ చెప్పడంతో పోటీ నుండి విరమించుకొని కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించారు. తెలంగాణ ఉద్యమంలో చేసిన త్యాగాలే కాదు రాష్ట్రం వచ్చిన తర్వాత రాజకీయంగా అనేక త్యాగాలు చేసిన వారిని గౌరవించాల్సి ఉంది. ఇప్పటికైనా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పించి వారిని గౌరవించాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

తెలంగాణ ఉద్యమకారుడిగా బీసీ నాయకుడిగా అవకాశం ఇవ్వాలి

నేను రెండు మూడు దేశాల గ్రీన్ కార్డును వదిలి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం భారతదేశంలో వచ్చాను. కంపెనీల ద్వారా వచ్చిన ఆదాయంతో ఇక్కడ ఉన్న స్థిరహస్తులను అమ్మి తెలంగాణ ఉద్యమాన్ని నడిపాను. ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పోటీ చేయాలన్న ఆలోచనలు ఉన్నారు. రెండుసార్లు టిఆర్ఎస్ లో టికెట్ కోసం ఆశపడి భంగపడ్డాను. 2023 లో జరిగిన ఎన్నికలలో సైతం కసిరెడ్డి నారాయణరెడ్డికి అవకాశమిస్తే ఒప్పుకొని అత్యధిక మెజార్టీతో గెలవడానికి కృషి చేశాను. అయన రాజీనామాతో ఏర్పడిన స్థానాన్ని ఉద్యమకారుడైన నాకు ఇవ్వాలని కోరుకుంటున్నారు.

బాలాజీ సింగ్ ఠాకూర్
జడ్పీ వైస్ చైర్మన్ నాగర్ కర్నూల్

తండ్లాట నానీల

పుస్తకావిష్కరణ

- సజీవ చేతనస్వరం బోల యాదయ్య కవిత్వం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సజీవ చేతన స్వరం బోల యాదయ్య కవిత్వమని ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ రఘు పేర్కొన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ పట్టణంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో బోల యాదయ్య రచించిన తండ్లాట నానీల పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా, ఆవిష్కర్తగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు జిల్లా మట్టి పరిమళం బోల యాదయ్య అని, సజీవమైనటువంటి కవిత్వాన్ని ఆవిష్కరిస్తున్న బోల యాదయ్య నిత్య చేతన స్వరమని ప్రశం సించారు. నిరంతరం కొత్త కొత్త అభివ్యక్తితో తనదైన శైలిలో పాల మూరు మాండలికాన్ని ఒడిసిపట్టి నిత్యనూతనంగా కవిత్వాన్ని ఆవిష్కరిస్తున్న బోల యాదయ్య కవితాపిపాసి అని కొనియాడారు. బోల యాదయ్య జీవితంలోని సంఘటనలను, జీవన సంఘర్షణను నానీల రూపంలో వెలువరించారన్నారు. పాల మూరు జిల్లాలో ఒకప్పుడు కరువు ఎలా ఉండేదో, వలసలు ఏ విధంగా ఉన్నాయో అవన్నీ తన నానీలో బలంగా ఆవిష్కరి ంచారన్నారు. విశిష్ట అతిథి వి.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో యువకవులు చక్కటి కవిత్వం రాస్తున్నా రన్నారు. యువకవులను నిరంతరం ప్రోత్సహిస్తే భవిష్యత్తులో వారు కూడా చక్కటి కవిత్వం రాస్తారన్నారు. సభాధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ యం. విజయ్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థినులను ప్రోత్సహించే విధంగా కార్యక్రమాలను చేపడతామన్నారు. అందుకోసం రైటర్స్ వింగ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. ఆత్మీయ అతిథులు కోట్ల వేంకటేశ్వర రెడ్డి, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ లు మాట్లాడుతూ పాలమూరు నుంచి చక్కని, చిక్కని కవిత్వం రాస్తున్న వారందరూ సమకాలీన సమస్యలను చిత్రిక పట్టాలన్నారు. పాలమూరు జిల్లా నుంచే అనేక సాహిత్య ప్రక్రియలు పురుడు పోసుకున్నాయన్నారు. ప్రముఖ యువకవి పొన్నగంటి ప్రభాకర్ పుస్తక సమీక్ష చేస్తూ బోల యాదయ్య కవిత్వంలో సజీవమైన కవిత్వం ఉంటుందని, ఏదీ కృతకంగా ఉండదన్నారు. తండ్లాట నానీల సంపుటిలో పాలమూరు వలస జీవుల వేదనను చక్కగా ఆవిష్కరించారన్నారు. పాలమూరు యూనివర్సిటీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్నెమోని కృష్ణయ్య మాట్లాడుతూ బోల కవిత్వంలో జీవితపు అనుభవాలు తొంగిచూస్తాయన్నారు. అనుభవంలోంచి వచ్చిన కవిత్వం ఎల్లప్పుడూ నిలుస్తుం దన్నారు. గౌరవ అతిథులు బెక్కెం జనార్దన్, ఎన్.పి. వెంకటేష్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, కె. లక్ష్మణ్ గౌడ్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగాధర్, తెలుగు శాఖ ఆచార్యులు విఠలాపురం పుష్పలత, తెలుగు అధ్యాపకులు హేమలత, సునీత, వెంకటయ్య గౌడ్ యువకవుల వేదిక ప్రధాన కార్యదర్శి కె.పి.లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు నాది అంటున్న మాజీ కానిస్టేబుల్

- చైర్మన్ ఇంటికి కూతవేటు దూరంలోనే
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

భూములను వెంచర్లుగా మార్చి ప్లాట్లు వేసేముందే బిల్డర్లు మున్సిపల్ శాఖ నుంచి అన్ని అనుమతులు. తీసుకుంటారు... నిబంధనలకు అనుగుణంగా యజమానులు ఇండ్లు నిర్మించు కుంటారు. కొన్ని ప్రాంతాల్లో ఇరుకురోలు కొన్ని ప్రాంతాలలో వెడల్పురోలు ఉంటాయి... రహదారి పై పెద్ద పెద్ద రాళ్లు పెడుతూ ఈ రోడ్డు నాది అంటూ కాలనీవాసులను భయపెడుతున్న ఘటన ఎక్కడో మార్మూలా ప్రాంతాల్లో జరగడం లేదు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరది లోని కృష్ణా నగర్ కాలనీలో ఉంది. వందకు డయల్ చేసిన, ప్రత్యక్షంగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కావడం లేదని కాలనీవాసుల ఆవేదన.



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని భగీరథకాలనీ సమీపంలో కృష్ణానగర్ ఉన్నది. ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ఇంటికి కూతవేతు దూరంలో, వార్డుకు ఆనుకొని ఉన్న మధురానగర్ ఆటో స్టాండ్ దగ్గర ఉన్న ఈ కాల నీలో మల్లయ్య అనే రిటైర్డ్ కానిస్టేబుల్ గత కొన్ని నెలలుగా 20 ఫీట్ల రోడ్డుపై పెద్ద పెద్ద రాళ్ల అడ్డంగా పెడుతూ రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నాడు. ఆదారిలో వెళ్లాలంటే భయం భయంగా పోవాల్సి వస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రస్తుత శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి పాత ఇంటికి రెడ్డి బాలిక హాస్టల నుండి వెళ్లే దారి కూడా ఇది కావడం మరో విశేషం. ఈ కాలనీలో ఎక్కువ పోలీస్ కుటుంబాలు నివాసం ఉండడం మరో విశేషం. వారం రోజుల క్రితం కాలనీవాసులు పోలీస్ ఎమర్జెన్సీకాల్ వందకు డయల్ చేసి ఫిర్యాదు చేశారు. 10 గంటల సమయం తర్వాత వచ్చి ఫోటో లు తీసి, రోడ్డుకు అడ్డంగా ఉన్న రాళ్లను తొలగించి వెళ్ళి పోయారు. కొద్ది సమయం వ్యవధిలోని మళ్లీ ఆ రిటైర్డ్ కానిస్టేబుల్ అవేరాళ్ళు తెచ్చి రోడ్డుకు అడ్డంపెట్టి కాలనీవాసులు భయపెట్టిస్తుంటే ప్రదక్షంగా వెళ్లి రూరల్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎవరు ఆ కాలానికి వచ్చిన దాఖలు లేవని వారు అంటున్నారు. మూడు నెలల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల ప్రచారానికి వచ్చిన టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు ఈ సమస్యను తీసుకెళ్లిన పరిష్కారం చూపలేదు. నిత్యం జిల్లా ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు ఉంటున్న మున్సిపాలిటీ లో. ఇంత పెద్ద సమస్య పరిష్కారం కావడం లేదండి మార్మూల ప్రాంతాల్లో ఉండే ప్రజల సమస్యలు అధికారులు ఎలా పరిష్కరి స్తారని పలువురు అనుమాన వ్యక్తం చేస్తున్నారు.

నిత్యం భయంతోనే నడుస్తున్నాం..... విజయలక్ష్మి

మా కాలనీకి వచ్చే ఈ రోడ్డు 20 ఫీట్లు మాత్రమే ఉంటుంది. భూత్పూర్ రోడ్డు నుండి రెడ్డి బాలికల హాస్టల్ కు వెళ్లే మెయిన్ రోడ్డు నుండి మా కాలనీకి మళ్ళితే రెండో ఇంటి దగ్గర ఉన్న మాజీ కానిస్టేబుల్ మల్లయ్య రోడ్డుకు పెద్ద పెద్ద రాళ్ల పెడుతూ రాకపోకలను సాగనివ్వడం లేదు. ఈ విషయం పలుసార్లు రాజకీయ నాయకులకు అధికారులకు ఫిర్యాదు చేసిన పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి

- ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- డీఐఈఓ శ్రీధర్ సుమన్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ఈనెల 28 నుంచి మార్చి 16 వరకు నిర్వహించనున్న ఇంటర్ పరీక్షల్లో స్క్వాడ్ బృందాలు పర్యవేక్షణలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్ ఆదేశించారు. మంగళవారం మాధ్యమిక విద్య కార్యా లయంలో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్, మూడు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలకు తగు ప్రొఫార్మాలు, ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా డీఐఈఓ మాట్లాడుతూ, జిల్లాలో 33 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవ త్సరం10,976 మంది, రెండవ సంవత్సరం 10,954 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 21,930 మంది పరీక్షలకు హాజరవుతున్నారని పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8:30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

9 గం. తర్వాత ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రానికి సమీపంలోని జెరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాల నడుమ ప్రశ్నాపత్రాల పంపిణీ జరుగాలని ఆదేశించారు. మాల్ ప్రాక్టీస్ కు పాల్పడే విద్యార్థుల పట్ల బోర్డు ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, ఫ్లయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ

వనపర్తి

బుధవారం | ఫిబ్రవరి 28, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యేకు ఘన సన్మానం

నవతెలంగాణ - ఆత్మకూరు



నియోజకవర్గం మక్తల్ పట్టణంలో మంగళవారం అమర చింత మునిసి పాలిటీ కేంద్రానికి చెందిన మాదాసి కుర్వ మండలం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలు సమస్యల గురించి వివరించారు.భవన నిర్మాణానికి సహకరించాలని వినతి పత్రం ఇచ్చారు. వారి సమస్యల పట్ల ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆయుబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, అమర చింత యాదవ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి డీఎస్పీగా కృష్ణ కిషోర్

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి డీసీఆర్ బి డి ఎస్ పి గా కృష్ణకుమార్ పూర్తి బాధ్యతలు చేపట్టారు రాష్ట్రంలో సాధా రణ బదిలీల భాగంగా అచ్చం పేట డీఎస్పీగా పని చేస్తూ బదిలీపై వనపర్తి జిల్లాకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి నీ కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు ఈ సందర్భ ంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎటువంటి పెండింగులు లేకుండా త్వరగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని ఆమె సూచించారు

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఫిబ్రవరి 26న ఎన్నికల కమిషన్ ద్వారా మహబూబ్నగర్ స్థానిక సంస్థల కోట ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణకు ప్రకటన జారీ చేయడం జరిగిందని, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తక్షణం అమల్లోకి వచ్చిందని అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు వర్తిస్తాయని ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ వనపర్తి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులు జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వెబెక్స్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్నగర్ స్థానిక సంస్థల కోట ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని 24/48/72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు ప్రతి ఒక్క అధికారి ఎలాంటి పక్షపాతం లేకుండా వారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని ఆయన సూచించారు



ఎన్నికల కోడ్ను సమర్థంగా అమలు చేయడం అధికారుల బాధ్యతన్నారు. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన మార్గదర్శకాలను చదివి వాటిని తూచా తప్పకుండా అమలు చేయాలని ఆయన అన్నారు కోడ్ అమల్లోకి వచ్చిన తొలి 24 గంటల్లో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో లోపల బయట ఎలాంటి రాజకీయ సంబంధిత పోస్టర్లు, చిత్రాలు , ఫ్లెక్సీలు, హోర్డింగులు క్యాలెండర్లు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోడ్ అమలులో ఉన్నప్పుడు స్థానిక సంస్థలకు సంబంధించి ఏమైనా సమావేశాలు నిర్వహించాలనుకుంటే తప్పనిసరిగా జిల్లా ఎన్నికల అధికారి నుంచి రాతపూర్వకంగా అనుమతి తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ వాహనాలను వ్యక్తిగత రాజకీయ సంబంధిత పనులకు వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు రాజకీయ నాయకులను కలవడం కానీ రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనడం గాని చేయవద్దన్నారు. ఎన్నికల క్యాంపెయినింగ్ రాజకీయ సమావేశాలను ఎస్ ఎస్ టి ఫ్లైయింగ్ స్కాట్ బృందాల ద్వారా వీడియో తీయించాలని ఆయన తెలిపారు ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు అందరూ బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు ఎన్నికల కోడ్ను ఎవరైనా ఉల్లంఘిస్తే ఆర్పియాక్ట్ 129 ప్రకారం చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా ఎన్నికల అధికార దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఇటీవల నిర్వహిం చిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఏ విధమైన ఎన్నికల కోడ్ను అమలు చేయడం జరిగిందో అదే మాదిరి ఎన్నికల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు అమలు చేయాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి పోలీసు అధికారులు అన్ని శాఖల జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



ఆత్మకూరు :అమరచింత మున్సిపల్ కార్మికుల 6 నెలల పెండింగ్ వేతనాలు చెలించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి సమ్మె చేస్తున్నారు.ఈ సందర్భంగా. సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి భూపాల్, మాట్లాడుతూ.. అమరచింత మున్సిపల్ కార్మికుల జీతాలు పెండింగ్లో ఉన్నాయి చైర్మన్ గారు, మున్సిపల్ కమిషనర్ గారు మున్సిపల్ అకౌంట్ టెట్ మేడం గారు ఏమాత్రం కార్మికుల జీతాలు చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యాహరిస్తూ మున్సిపల్ లో డబ్బులు లేవని చెప్పడం సరియైనది కాదన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న 8 నెలల ఏరియాలూస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులకు పని చేసే సందర్భంగా బ్లౌజులు మాస్క్ పని రక్షణ పదార్థాలను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.పీఎఫ్ పెండింగ్ లో ఉన్న 3 నెలల వేతనాలు చెలించాలని,ఈ.ఎస్.ఐ కార్డులు ఇవ్వాలని కోరారు.ఈ సమ్మె లో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్.రమేష్, తెలంగాణ మున్సిపల్ యూనియన్ కార్యదర్శి ఎమ్. ప్రభాకర్,అధ్యక్షులు ప్రేమ్ కుమార్ సీఐటీయు జిల్లా నాయకులు ఎ.బుచ్చన్న తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి.వెంకటేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్, ఎఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, నాయకులు, భాస్కర్, శ్యామ్ సుందర్, హరికృష్ణ, చిన్న, సునీల్,కథలప్ప, రవీందర్, శ్రీను, శ్రీనివాస్, తిపన్న, మహేందర్,లక్ష్మన్న ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులున్న డబల్ బెడ్రూంలు అర్హులకు కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

నవతెలంగాణ - వనపర్తి రూరల్



జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో దాదాపు 15 వేల రేషన్ కార్డులు మంజూరైన ఒక్క టికూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని ,ఈ నూతన ప్రభుత్వం గతంలో మంజూరైన వాటితో పాటు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ కోరారు. మంగళవారం నవతెలంగాణతో ఆయన మాట్లా డుతూ ప్రజలకు ఉచిత గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల కరెంటు ఇతర సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు అవసరం అవుతుంన్నారు. కాబట్టి గ్రామ వార్డు సభ్యులందరూ దీనిని గుర్తించాలని ఆయన కోరారు. చిట్యాల శివారు లో గల డబల్ బెడ్ రూమ్ పెద్దగూడెం శివారులో, పీర్లగుట్ట, రాజపేట, అప్పాయిపల్లి శివారులో ఇల్లు ఉన్నాయని వీటిని అర్హులైన వారికి వెంటనే ఇండ్లు ఇవ్వాలన్నారు. వాటిలో మంచినీటి వసతి కరెంటు డ్రైనేజీ సీసీ రోడ్ల నిర్మాణం చెసి ఈయాలని ఆయన ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశామన్నారు. జిల్లాలో చాలా గ్రామాలలో పట్టణాలలో కొన్ని ప్రాంతాలలో మంచినీటి సమస్య ఎదురవుతుందని కావున దీనికి స్పందించి మంచినీటి సమస్యల పరిష్కారం చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు

నర్సరీ పరిశీలన

నవతెలంగాణ - పానగల్



పాన్గల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో మంగళవారం రోజు స్పెషల్ అధికారి విద్యసాగిరెడ్డి గ్రామాన్ని సందర్శించి మంచినీటి సమస్యను పరిశుద్ధంపై దృష్టి పెట్టాలని గ్రామ కార్యదర్శిని సూచించారు. గ్రామ పంచాయతీ సంబంధించిన రికార్డులను పరిశీలించారు అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి నర్మదా స్పెషల్ అధికారి విద్యాసాగర్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి ఇక్కడ ఏర్పాటుచేసిన నర్సరీ, ప్రకృతి వనం, పరిశీలించారు. ఈ సందర్భంగా విద్య సాగిరెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు మంచినీటి సమస్యలను లేకుండా పరిష్కరించాలని వారు సూచించారు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ముక్కలను కాపాడుకోవాలని సూచించారు అదేవిధంగా గ్రామాల్లో ఉపాధి కూలీలను పనులు గెలిపించాలని ఆయన సూచించారు ఉపాధి పనులు వేగవంతంగా చేయాలని వారు సూచించారు.

కాంగ్రెస్ పార్టీ సంబరాలు

ఆత్మకూరు : నియోజకవర్గం నియోజకవర్గం నందు మంగళవారం



సాయంత్రం100 రోజుల్లో ఆరు హామీలను నెరవేర్చడంలో భాగంగా నేడు రెండు హామీలు (మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మరియు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్)అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి వారి సహచర క్యాబినెట్ మంత్రివర్యులు ఆమోదం తెలుపుతూ ప్రారంభించారన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ వాకిటి శ్రీహరి గారి పిలుపుమేరకు మక్తల్ మున్సిపాలిటీ టౌన్లో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మిఠాయిలు పంచుతూ,బాణాసంచా కాలుస్తూ సంబరాలు నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా, గణేష్ కుమార్ గొల్లపల్లి నారాయణ , ఏ .రవికుమార్, కట్ట వెంకటేష్ ,మందుల నరేందర్ ,బోయవెంకటేష్ ,పెద్దింటిమల్లేష్,కావలి తాయప్ప ,ఆడం శ్రీనివాసులు కావలి ఆంజనేయులు, శంషాద్దీన్,ఫయాజ్,అసముద్దీన్,శివరాం రెడ్డి ,జి.రవికుమార్, కల్లూరి గోవర్ధన్ ,టీవీ9 వెంకటేష్, గుంతలి శివకుమార్ , గుడెబల్లూరు నాగరాజ్, ఓబులేష్, రాములు ,లక్ష్మన్న, మక్తల్ పట్టణ కాంగ్రెస్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రూ॥800 కూలీ ఇవ్వాలి

- తెలంగాణ వ్యకాస రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు
- కొలతలైన రద్దు చేయాలి
- మండల కేంద్రానికి కూలీల పాదయాత్ర ...

నవతెలంగాణ - మదనాపురం

ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు రోజుకు 800రూపాయలు కేటాయించాలని తెలంగాణ వ్యకాస రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు అన్నారు.మండలంలోని దుప్పల్లి,కొత్తపల్లి గ్రామాల కూలీలు పని క్షేత్రం నుండి వందలాదిగా వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో మంగళవారం మదనాపురంలోని ఎంపీడీఓ కార్యాలయం వరకు పాదయాత్ర చేశారు. అనంతరం ఎంపీడీఓ చెన్నమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథిగా వెంకట్రాములు హాజరై మాట్లాడారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పనులు చేస్తున్న వ్యవసాయ కూలీలకు రోజు కూలీ 800 రూపాయలైనా ఇవ్వాలని,లేదంటే కొలతలనైనా రద్దు చేయాలన్నారు.ఈ వర్షాకాల సమయంలో వర్షాలు అంతంతనే పడ్డాయన్నారు.గత ఐదు నెలల నుంచి కూడా వర్షాలు లేవని,పనులు వ్యవసాయ కూలీలకు దొరకడం లేదని వాపోయారు. రోజూ తీవ్ర ఎండలో ఉపాధి కూలీలు గ్రామ గ్రామాన వందలాది మంది పనికి కదులుతున్న సమయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వము కొలతలను పెట్టడం మూలంగా ప్రతికూలికి 100 రూపాయల లోపే కూలి పడుతుందని గుర్తు చేశారు.కొలతలతో నిమిత్తం లేకుండా కూలీలకు 600 రూపాయల కూలి ఇవ్వాలని, కరువు పరిస్థితులు నెలకొన్న ఈ కాలంలో ప్రతి జాబు కార్డు కు 100 రోజుల నుంచి 200 రోజులకు పని దినాలు కల్పించాలని డిమాండ్



చేశారు. ఉపాధి కొలతలను రద్దు చేసుకోకుంటే రోజు కూలి 800 రూపాయలైనా ఇవ్వాలని వెల్లడించారు. అదేవిధంగా పనుల దగ్గర కనీస సౌకర్యాలు, వసతులను కల్పించాలని సూచించారు. అంతకు ముందు దుప్పల్లిలో ఏపీఓ బాలయ్యకి కూడా డిమాండ్ల సాధనకు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజు,కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా నాయకులు చీర్ల ప్రసాద్ మండల కార్యదర్శి ప్రసాద్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్,పడిగెన్న, చీర్ల ప్రసాద్,వనజ, నిర్మల జానమ్మ ,మహేంద్ర, అల్లన్న, కురుమన్న, పద్మ ,సంధ్య, బాలమ్మ, కావలి కొండన్న, సంధ్య, మంగమ్మ గోవిందమ్మ, గిరమ్మ ,అలివేల పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఆజాద్ 93వ వర్ధంతి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

భారత స్వతంత్ర పోరాటయోధుడు బయోమెరుగని ఉద్యమకారులలో చంద్రశేఖర్ ఆజాద్ ఒకరని ఆయన 93వ వర్ధంతిని వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటయోధుడు భగత్ సింగ్కు ముఖ్య అనుచరుడుగా హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికల్ అసోసియేషన్ నిర్మాతగా భారతమాత మొదట సింధూరమై భారత చరిత్రకు ఎర్రసీరాగా మిగిలి బావి తరాలకు పూర్తిగా నిలిచారన్నారు. చావుకు భయపడని వ్యక్తి అని అమర వీరుడిగా భారత ప్రజల గుండెల్లో చిరస్మరనీయు డైనాడని భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించాలని అందుకోసం భారతదేశం నుంచి బ్రిటిష్ వాళ్ళ ను తరిమివేయాలని కంకణం కట్టుకున్నటువంటి వీర పోరాట యోధుడని కొనియాడారు. 1928 సెప్టెంబర్ లో భగత్ సింగ్ సుఖదేవ్



మొదలగువారితో కలిసి హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ అనే సంస్థను స్థాపించారన్నారు. ఈయన పోరాడిన తీరు భారత దేశ విప్లవ చరిత్రకు వన్నె తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకంటి నరసింహ శర్మ ,మండల దేవన నాయుడు ,ఇటిక్యాల బండలయ్య గంధం నాగరాజు, బాలేమియా పానుగంటి ,యోసేపు కొమ్ము వెంకటస్వామి, పరమేశ్వర చారి, గంగాధర చారి సత్యం చారి ,మాధవా చారి ,యాదగిరి చారి, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడంలో ఉచిత వైద్య శిభిరం

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం మానవతా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని అల్లూరి శ్రీనివాస్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్ని గ్రామాలకు సరైన వైద్యాన్ని, ఆరోగ్య జీవన విధానాన్ని అందించి, హోమియోపతి మరియు యోగాలను అందుబాటులోనికి తీసుకొని వచ్చి, వైద్యంతో పాటు ప్రజలలో ఆరోగ్య చైతన్యం, అవగాహన కల్పించి అందరికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిచడమే లక్ష్యంగా గత 32 ఏళ్ళుగా విశ్వ మానవతా సంస్థకృషి చేస్తూ ఉంది. అన్నిరకాల వ్యాధులకు నిపుణులైనటువంటి హోమియోపతి వైద్యులచే చికిత్స చేసి,నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో వైద్యం అందించి ఉచితముగా హోమియోపతి మందులు అందజేశారు.ఈ సందర్భంగా వనపర్తి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయ మోహన్ మాట్లాడుతూ ప్రజలు యోగా ,ధ్యానం, ఆరోగ్యం పై శ్రద్ధ వహించి తమ జీవన విధానాన్ని ఆరోగ్యవంతంగా



మార్చుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ ఫౌండర్ మరియు అధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస్ చౌదరి వనపర్తి జిల్లా డిఎంహెచ్ఓ జయమోహన్, హోమియోపతి వైద్యులు జ్యోత్స్న, సహదేవ్, ఏఎన్ఎంలు ఆశా మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరుకు కోతలు తొందరగా పూర్తి చేయాలి



ఆత్మకూరు :పట్టణంలో మార్కెట్ యార్డ్ నందు మంగళవారం కృష్ణవేణి చెరుకు రైతు సంఘం మహబూ బ్నగర్ ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశం జరిగినది. ఇట్టి సమావేశం నందు కృష్ణవేణి పరిశ్రమ యాజమాన్యం లేబర్ బంటూలను వెంటనే తెప్పించి నిర్ణయించిన ధరలకు కోతలు తొందరగా పూర్తి చేయాలని కోరారు. కోతలకు సరిపడా లేబర్ బంటూలు లేకపోవడం వల్ల కోతలు ఆలస్యమై ధరలు పెరుగుతున్నాయి అని ఆందోళన వ్యక్తపరిచారు. పెరిగిన ధరలకు యాజమాన్యం భరించాలని కోరారు. రైతులకు ఇవ్వాల్సిన చెరుకు డబ్బులు వెంటనే 30 రోజుల్లో ఖాతాలో జమ చేయాలని, ఆగి పోయిన డ్రిప్స్ సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు రాజన్న, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి ,కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి ,సంజీవరెడ్డి ,బి రాజు రాజశేఖర్ ,రెడ్డి, పి రవి ,కె తిరుపతయ్య, టాంక్ ఆంజనేయులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - ఆత్మకూరు



నేటితో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయి కనుక విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ అధికారులు విద్యార్థులకు ఉదయం, సాయంత్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి కే రాఘవ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్ పరీక్షల దృశ్య చుట్టుపక్కల గ్రామాల ప్రాంతాల నుండి రే చింతల, ఆరేపల్లి , కతే పల్లి, గ్రామాల నుండి నర్వ మండలం నుండి వివిధ గ్రామాల నుండి ఆత్మకూరు పట్టణానికి విద్యార్థులు పరీక్ష రాయడానికి వస్తారు కావున వీరికి సరైన సమయం కు పరీక్ష రాయుటకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు

ఘనంగా స్వయం పరి పాలన దినోత్సవం



నవతెలంగాణ - ఆత్మకూరు

పట్టణం ప్రగతి హై స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. విద్యార్థులు వైద్యాధికారులుగా తమ ప్రతిభను కనబరిచారు. డీఈఓగా సి సతీష్, ఎంఈఓగా కే చిన్న ప్రధానఉపాధ్యాయురాలిగా సీ సంజన ప్రదర్శించారు. కరస్పాండెంట్ ఫాయాజ్ విద్యార్థులను అభినందించి, బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల రవి, అశోక్, సాయి, శివ పాల్గొన్నారు.

చిన్నారులకు అధిక పౌష్టికాహారం అందివ్వాలి



నవ తెలంగాణ - వీపనగండ్ల

అంగన్వాడి సెంటర్లలో చదువుతున్న చిన్నారులు బలహీనంగా ఉన్న వారిని గుర్తించి వారికి అధిక పౌష్టికాహారం ఇవ్వాలని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో చిన్నారులను బరువును తెలుసుకొని తక్కువ బరువు ఉన్న వారిని గుర్తించి వారి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, బరువు పెరిగేందుకు అవసరమైన వైద్య చికిత్సలు అందిస్తామని డాక్టర్ వంశీకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, సుగుణ బాయ్ , కమల, సువర్ణ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

మామిడి రైతులకు అవగాహన సదస్సు



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నానో డీఏపీ, గురించి ప్రథమ ,ద్వితీయ సూక్ష్మ పోషకాలు ప్రాధాన్యత గురించి వివరించారు. సబ్జెక్టు మ్యాటర్ స్పెషలిస్ట్ ఆర్టికల్చర్ కె వి కె పాలెం శంకర్ మామిడి పంటలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటికి సంబంధించిన మందులను మరియు మామిడి పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం మండల ఉద్యాన శాఖ అధికారి కృష్ణ మాట్లాడుతూ సస్యరక్షణ, మరియు పోషక యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. కంపెనీ సీనియర్ అగ్ర న మిస్ట్ ఎమ్మార్పీ శ్రీధర్ రెడ్డి రైతులకు మట్టి పరీక్షల ప్రాముఖ్యతను చేయించుకునే విధానాన్ని వివరించారు ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ మరియు సేవల గురించి వీపనగండ్ల ఏఈఓ రజిత రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ మార్కెటింగ్ ఆఫీసర్లు రవికుమార్ ప్రవీణ్ కుమార్ అగ్రనమిస్ట్ శివ తదితరులు పాల్గొన్నారు

వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల నోటిఫికేషన్ వాయిదా

వనపర్తి రూరల్ : ఈనెల 24 న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి పలు రకాల ఉద్యోగాల నోటిఫికేషన్ ను ఎలక్షన్ కోడ్ కారణంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ నోటిఫికేషన్ ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత తదుపరి ప్రభుత్వం ఆదేశాల ప్రకారం దరఖాస్తులు తీసుకోబడుతుందని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
బుధవారం | ఫిబ్రవరి 28, 2024 | www.navatelangana.com

శిథిలావస్థలో ఉన్న పాఠశాలను పట్టించుకునేది ఎవరు...?

నవతెలంగాణ-వంగూరు



మండలంలోని తిప్పారెడ్డిపల్లిలో ప్రభుత్వ పాఠశాల ఎన్నో ఏండ్ల నుండి ఉన్న పాఠశాలలో అక్కడ ఉన్న గ్రామ ప్రజలు చదువుకొని ఎందరో మహానుభావులుగా ఎదిగిన వారున్నారు. కానీ ప్రస్తుతం శిథిలావస్థలో పాఠశాల ఉండడంతో పట్టించుకునే నాథుడు లేడని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లలు మాత్రమే ఉండడం చేత ఈ పాఠశాలపై ఎవరి దృష్టి పడడం లేదని వారు వాపోయారు. అక్కడ చదువుకుం టున్న విద్యార్థులు తమ ప్రాణాన్ని ఎప్పుడు గాలిలో వదిలేయాల్సి వస్తుందోనని బెంగ పడుతున్న తీరు తిప్పారెడ్డిపల్లిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శిస్తే తెలుస్తోంది. శిథిలావస్థలో ఉన్న పైకప్పు పెచ్చులు పెచ్చులుగా ఊడి మీద పడి ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. వానొచ్చిన, గాలొచ్చినా విద్యార్థులు కానీ ఉపాధ్యాయులు పాఠశాల గదులలోకి వెళ్ళేది లేదని తెలిపారు. గతంలో మన ఊరు-మన బడి క్రిందనైనా పునర్నిర్మాణం చేపడతారని అనుకున్నాం. కానీ అది జరగలేదన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి పాఠశాలను పునర్నిర్మాణం చేపట్టాలని కోరారు.



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-కందనూలు

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ర్యాలీని మంగళవారం లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారం జిల్లాలోని వివిధ బ్యాంకు అధికారులు నాగర్‌కర్నూల్ జడ్పీ గ్రౌండ్‌లో అవగాహన ర్యాలీని ప్రారంభించి బస్టాండ్ మీదుగా నల్లవెల్లి రోడ్డు, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ద్వారా జడ్పీ గ్రౌండ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారి ఎల్డీఎం కౌశల్ కుమార్ పాండే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతను అలవర్చుకోవాలన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచన ప్రకారం ప్రతి సంవత్సరం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి బ్యాంకు ఖాతాలను తెరిచి అందులో వారు పొదుపును చేసుకుని భవిష్యత్తులో వాళ్ల అవసరాలకు ఉపయోగపడే విధంగా ఆర్థిక అక్షరాస్యత పాటించాలన్నారు. పొదుపు చేయడం విద్యార్థి దశ నుండే అలవాటు కావాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రస్తుతం డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని, తమ అకౌంట్ వివరాలను గాని, ఓటీపీలను గాని ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లోని పబ్లిక్ బ్యాటరీ చార్జెస్ ఉపయోగించరాదని, తద్వారా తమ వ్యక్తిగత వివరాలు సైబర్ నేరస్తులకు చేరుతాయన్నారు. ఇలాంటి విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఎవరైనా ఫోన్ కాల్ చేసుకుంటామని అడిగితే వాళ్ల వివరాలు తెలుసుకోకుండా ఫోన్ ఇవ్వొద్దన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి జీవి.రమేష్, ఏపీజీవీబీ ఆర్ఎం రంజిత్, ఎస్బీఐ ఏడీఎంఎంవీపీ సత్యనారాయణ, ఎస్బీఐ మేనేజర్ రాజేష్ బేరి, జిల్లా సైన్స్ అధికారి కృష్ణా రెడ్డి, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ డివిజన్‌లో అధికారిక విద్యుత్ కోతలు లేవు

- కల్వకుర్తి ఏడీఈ చంద్రశేఖర్

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలో అధికారికంగా ఎలాంటి విద్యుత్ కోతలు లేవని ఏడీఈ చంద్రశేఖర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కొంతమంది విద్యుత్ సరఫరా విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని కోరారు. ఎక్కడైనా ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేస్తే సంబంధిత శాఖ అధికారులకు వినియోగదారులు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి గాని, విద్యుత్తు సంస్థల నుంచి కానీ ఎలాంటి అధికారిక విద్యుత్ కోతలు లేవని ఆయన స్పష్టం చేశారు. గృహ అవసరాలతో పాటు, వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. ఎక్కడ విద్యుత్తు సమస్య తలెత్తిన వెంటనే సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-బల్మూరు

మండల పరిధిలోని నర్సాయపల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రత్యేక అధికారి తహసీల్దార్ సైలేంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. నర్సాయిపల్లి గ్రామానికి సంబంధించిన రూ.10లక్షల సీసీ రోడ్డు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరయ్యాయని తెలిపారు. గ్రామ సమస్యలను ప్రజలు తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. వీధిలైట్లు, వాటర్ లీకేజీలు, తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎండాకాలంలో ప్రత్యేకంగా కృషి చేయాలని వారిని కోరారు. అనంతరం ప్రత్యేక అధికారిని గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు రాముడు, గ్రామస్తులు కృష్ణ, బాలు, సూర్య, నిరంజన్, శంకర్, రాజు, శివ, సురేష్, తదితరులు ఉన్నారు.

క్రీడలతో ఆలోచన శక్తి పెరుగుతుంది

- క్లాస్‌మెంట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి

నవతెలంగాణ-తాడూర్

క్రీడలతో ఆలోచనశక్తి పెరుగుతుందని క్లాస్మెంట్ క్లబ్ వ్యవసాయ అధ్యక్షులు వాస రాఘవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలో ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ హౌ యిఫ్ఫాన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని పీఎస్ ఆకునెల్లికుదురు పాఠశాల విద్యార్థులకు క్లాస్‌మెంట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుని ఆధ్వర్యంలో చెస్ బోర్డ్స్‌రింగ్ బాల్స్‌తో పాటు వాటర్ బాటిళ్లను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ-కేవైసీకి గడువు పెంచాలి : బీఎంపీ

నవతెలంగాణ-తాడూర్

రేషన్ షాపులలో ఈ-కెవైసీ గడువు పెంచాలని బీఎంపీ పార్లమెంట్ ఇన్‌ఛార్జీ గడ్డం విజయ్ కోరారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 29 వరకు మాత్రమే రేషన్ షాపులో ఈ-కెవైసీ చేయించుకునే సమయం ఇవ్వడంతో చాలా మంది చిన్న పిల్లలకు వేలి ముద్రలు అప్‌డేట్ కాకపోవడంతో 2 రోజుల సమయమే ఉండడంతో రేషన్ బందు చేస్తారేమోనని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. కావున రేషన్ షాపులలో వేలిముద్రలు తీసుకునే విధానాన్ని ఇంకా 2 నెలల గడువు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆధార్ అప్‌లోడ్ చేయించుకోవాడానికి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల నాయ కులు జెట్టి చంద్రయ్య, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

లాప్‌టాప్ ప్రయాణికునికి అప్పగింత



నవతెలంగాణ-కందనూలు

15 రోజుల క్రితం నాగర్‌కర్నూల్ డిపో బస్సులో ప్రయాణించి తన లాప్‌టాప్, పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర విలువైన డాక్యుమెంట్లు కలిగిన బ్యాగు ఒక ప్రయాణికుడు మర్చిపోయారు. ప్రయాణికులు అందరూ దిగిన తర్వాత డ్రైవర్, కండక్టర్ (రవికుమార్, రవీందర్)బ్యాగును గమనించి బస్ స్టేషన్ కంట్రోలర్‌కు అప్పగించారు. డాక్యుమెంట్లలో ఉన్న ఫోన్ ఆధారంగా అట్టి ఫోన్‌కి రీఛార్జ్ చేసి ఆ ప్రయాణికునికి (ఎండీ.మొయినుద్దీన్ ద్వారా సమాచారం ఇవ్వగా అతను నాగర్‌కర్నూల్‌లో గల అతని తమ్మునికి మంగళవారం డిపో మేనేజర్ టి.దేవరాజు, ఎస్.బాల్ రెడ్డి టీఐ, పరశురాం కంట్రోలర్, బస్ స్టేషన్ కంట్రోలర్ పీఎస్.రావు, పి.సాయిబాబా సమక్షంలో అందజేశారు. తన డాక్యుమెంట్లను ఇచ్చినందుకు ఆ వ్యక్తి ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా మల్లురవిని ప్రకటించాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా డా.మల్లురవిని ప్రకటించాలని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ ఎండీ.ఉస్మాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ కోసం నమ్మకంగా పనిచేస్తూ, గత ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటు కోసం నిస్వార్థంగా పని చేసి, సీనియర్ నాయకులుగా, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంతిగా ఉన్నా రేవంత్ రెడ్డికి అండగా ఉంటూ పార్టీలో ఏ సమస్య ఉన్నా ప్రతిచోట పెద్దన్న పాత్ర పోషిస్తూ సమన్వయ పరుస్తూ పార్టీ ముందుకు నడుపుతూ సామాన్య ప్రజలకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే డా.మల్లురవిని నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా ప్రకటించాలన్నారు. మండల కాంగ్రెస్ నాయకులకు మల్లురవికే మా మద్దతు ఉంటుందన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహదూర్, మండల ప్రధాన కార్యదర్శి మాధవ్, నాయకులు లక్ష్మీనారాయణ, మల్లేష్, రాఘవేందర్, రమణ, వెంకటేష్, శ్రీను, రాము, శివ వున్నారు.

అలంపూర్ బార్ అసోసియేషన్ మద్దతు

నవతెలంగాణ-తాడూర్

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సభ్యులందరూ కలిసి ఏకగ్రీవ మంగళవారం తీర్మానం చేశారు. నాగర్‌కర్నూలు పార్లమెంటు ఎస్సీ రిజర్వుడు స్థానానికి ప్రముఖ న్యాయవాది అయిన కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులు మల్లేపల్లి జగన్‌ను బలపరుస్తూ నాగర్‌కర్నూల్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ బీ-ఫామ్ టికెట్ ఇవ్వాలని తీర్మానం చేస్తూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తీర్మానం కాపీలను పంపినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి నరసింహ, సభ్యులు, కల్వకుర్తి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వెంకట గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాశ్మీర్ హనీ ఆపిల్ బేర్ తోటతో లాభాలు

నవతెలంగాణ-వంగూరు



తనకున్న వ్యవసాయ పొలంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కాశ్మీర్ హని ఆపిల్ బేర్ తోటతో మంచి లాభాలు ఉన్నాయని వంగూరు మండలంలోని కోనేటిపూర్ గ్రామానికి చెందిన యువ రైతు రింగు శ్రీను నిరూపించారు. ఎన్నో బిజినెస్‌లు చేసినప్పటికీ ఎందులో కూడా తృప్తి లేకుండా లాభాలు రాకపోవడంతో కనీసం వ్యవసాయ పొలంలోనైనా అధిక దిగుబడి సంపాదించాలనే కోరికతో తనకున్న వ్యవసాయ పొలంలో ఒక ఎకరా ఈ తోటను పెట్టడం జరిగిందని తెలిపారు.

అనంతపూర్ జిల్లాలో ఒక స్నేహితుని ద్వారా ఈ పండ్ల తోటలో అధిక లాభాలు ఉన్నాయని తెలుసుకొని అక్కడి నుండి ఒక మొక్క 100 రూపాయల చొప్పున 600 మొక్కలను తెప్పించి ఎకరా పొలంలో సాగు చేశానని తెలిపారు. ఈ పండ్లు షుగరు, బీపీ, మోషన్స్, మలబద్ధకం ఉన్నవారికి మంచి ఔషధంగా పనిచేస్తాయని తెలిపారు. ఈ తోట పెపకం పూత దశలో దోమ తాకకుండా స్ప్రే మందులు, పెరగడానికి కొన్ని మందులను పిచికారి చేస్తే సరిపోతుందని సంవత్సరం మొత్తంలో 10 నుండి 15 వేలు మాత్రమే ఖర్చు వస్తుందన్నారు.

మొదటలో ఈ తోట పెట్టినప్పుడు లక్ష రూపాయలు ఖర్చు వచ్చిందని, తర్వాత సంవత్సరానికి ఒకసారి కాపు రావడంతో ఖర్చులు పోను రెండు లక్షలు మిగులుతున్నాయని రైతు తెలిపారు. వ్యవసాయం అంటే నాకు చాలా ఇష్టమని కూరగాయల తోటలు కూడా వంకాయ, టమాట, మిర్చి, బంతి సాగు కూడా చేస్తున్నానని తెలిపారు. చేపల పెంపకం కోసం కూడా 20కుంటల పొలంలో సంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాశ్మీర్ హని ఆపిల్ బేర్ మొక్కలను ఎవరికైనా రైతులకు కావాలంటే తాను తెప్పిస్తానని ఆ పంటతో మంచి దిగుబడి పొందవచ్చన్నారు.

ప్రభుత్వం ప్రోత్సాహం ఉండాలి..



ప్రభుత్వం సహకరించి సబ్సిడీ లోన్‌లు ఇచ్చినట్లయితే అంజూర, జామ, నిమ్మ తోటలు పెడతా. ఇలాంటి యువ రైతులకు ప్రభుత్వం అండగా ఉండి ప్రోత్సహిస్తే మరింత ఆధునిక పరిజ్ఞానంతో మంచి లాభాలతో ముందుకెళ్ళచ్చు.

-రింగ్ శ్రీను రైతు, కోనేటిపూర్.

విద్యుత్ కోతలు తలేత్తకుండా చూడాలి

- జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ లీలావతి

నవతెలంగాణ-కందనూలు

జిల్లా విద్యుత్ కార్యాలయంలో అధికారులతో విద్యుత్ సరఫరపై నిర్వహించిన సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ లీలావతి మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా విద్యుత్ కోతలు తలెత్తకుండా ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని సంబంధించిన అధికారులు నాగర్‌కర్నూల్ డీఈఈ, రెవెన్యూ పరిధిలోని అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ ఏడీఈలు, జిల్లాలోని అన్ని మండలాల ఏఈ, ఫీల్డ్‌లో పనిచేసే ఓ అండ్ ఎం స్టాఫ్, ఆర్టిజన్ ఉద్యోగులకు సూచించారు. అధిక లోడు సమయంలో అందరూ అధికారులు వారి కార్యాలయాల్లో వుండి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా అధిక లోడ్ వచ్చే అవకాశాలు ఉన్నందున అందరూ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. వినియోగదారుల ఫిర్యాదు కొరకు జిల్లా విద్యుత్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు వుంటే కంట్రోల్ రూమ్ నంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. కంట్రోల్ రూమ్ నంబర్ 9441400014, విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు నాగర్‌కర్నూల్ ఎస్ఈ లీలావతి 7901093685, నాగర్‌కర్నూల్ డీఈఈ శ్రీధర్ శెట్టి 9440813420, రెవెన్యూ పరిధి కల్వకుర్తి ఏడీఈ చంద్రశేఖర్ 9440813437, నాగర్‌కర్నూల్ ఏడీఈ ఆదిశేషయ్య 9440813435, కొల్లాపూర్ ఏడీఈ చంద్రశేఖర్ 9440813442, అచ్చంపేట ఏడీఈ కామేశ్వర రావు 9440813438 నంబర్లను సంప్రదించాలన్నారు.



రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పథకాలివ్వాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.అశోక్

నవతెలంగాణ-కందనూలు

రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రాయితీతో 500 రూపాయలకు ఇచ్చే సిలిండర్, ఉచితంగా ఇచ్చే 200 యూనిట్ల విద్యుత్తును ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ ఎమ్మార్వో చంద్రశేఖర్ గారికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నూతన రేషన్ కార్డులు ప్రభుత్వం అందించలేదని ఈ 10 సంవత్సరాల కాలంలో అనేకమంది వివాహాలు చేసుకున్నారని వేరువేరుగా కుటుంబాలు విడిపోయాయని దీంతో రేషన్ కార్డు ప్రాతిపదికనే పథకాలు అందిస్తామంటే చాలామంది నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు రేషన్ కార్డును పరిధిలోకి తీసుకోకుండా ప్రజా పాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆధారంగా తీసుకొని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పథకాలను అందించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా నూతన రేషన్ కార్డులను కూడా దశలవారీగా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ప్రభుత్వం రేషన్ కార్డుకు సాకు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేయకూడదని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సుభాష్ వెంకటేష్ నాయకులు సురేష్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా అంతటి రజిత..?

నవతెలంగాణ అచ్చంపేట



నియోజకవర్గంలో ఎమ్మెల్యే తర్వాత ప్రోటోకాల్ కలిగిన పదవి వ్యవసాయ మార్కెట్ చైర్మన్. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం, అచ్చంపేటలో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపొందడంతో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్ల చైర్మన్ పదవులను ప్రభుత్వం రద్దు చేసింది. నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలను నియమించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని ఎస్సీ మహిళకు రిజర్వుడు కేటాయించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వలపట్ల కాలానికి చెందిన అంతటి మల్లేష్ భార్యా అంతటి రజిత వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు అప్పగించడానికి ఆసక్తి చూపుతున్నారని తెలుస్తుంది. దీంతో త్వరలోనే మార్కెట్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించనున్నా రని పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది. అంతటి మల్లేష్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఏబీసీడీ వర్గీకరణ కోసం ఉద్యమాల్లో పాల్గొంటూ నియోజకవర్గంలో వంశీకృష్ణ గెలుపు కోసం అలుపెరుగని కృషి చేశారు. వాస్తవానికి ఓసి జనరల్ రిజర్వు కేటాయిస్తారని ప్రచారం జరిగింది. చాలామంది పదవిని ఆశించి పోటీపడ్డారు. ఎస్సీ మహిళకు కేటాయించడంతో బీసీ, ఓసి వర్గాలను అసంతృప్తి ఏర్పడింది.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని యూపీఎస్ పసుపుల పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ప్రతి ఒక్క విద్యార్థి ఉత్సాహంతో స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులుగా జీవితంలో అనుభవాలను తెలుసుకోవడం ఎంతో అనుభూతిని విద్యార్థులు తెలిపారు. కలెక్టర్‌గా మనీష, డీఈవోగా అనిత, ఎంఈఓగా అఖిల, ప్రధానోపాధ్యాయులుగా చెన్నకేశవులు వ్యవహరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





బిజినేపల్లి : మండలంలోని ఖానాపూర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. 30మంది చిన్నారులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ బోధనతో విద్యార్థులను ఆకట్టుకున్నారు. డీఈవోగా కే.సౌమ్య, ఎంఈఓగా డి.సునీత, ప్రధానోపాధ్యాయులుగా ఎండీ.ముస్కాన్ బేగం భాద్యతలు నిర్వహించారు.కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసురెడ్డి, ఉపా ధ్యాయులు కృష్ణ, వెంకటనరసమ్మ, సుగుణకుమారి, సమతి, భాగ్యలక్ష్మి, అరుణకుమారి, శాంత, పాల్గొన్నారు.

క్షుద్ర పూజల పరంపర..?

- మరొక క్షుద్ర పూజ సంఘటన..

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో క్షుద్ర పూజల పరంపర కొనసాగుతూనే ఉంది. సీరియల్ కిల్లర్ క్షుద్ర పూజలతో అమాయకులని మట్టుపెట్టిన సంఘటన మరువకముందే నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మరొక క్షుద్ర పూజ సంఘటన నెలకొంది. జిల్లా కేంద్రంలో బస్టాండ్ సమీపంలో గల ఒక పూల వ్యాపారి దుకాణం వద్ద అర్ధరాత్రి ఒక వ్యక్తి క్షుద్ర పూజలు చేసినటువంటిని సామాగ్రిని ఒక కవర్లో తీసుకొచ్చి ఆ షాప్ దగ్గర వదిలేసి పోవడం కలకలం రేపింది. ఇటీ వలే క్షుద్ర పూజలతో అమాయకులను మట్టుపెట్టిన సంఘటన మరువకముందే మళ్లీ క్షుద్ర పూజ సంఘటన జరగడంతో ప్రజలను, అటు షాపు యాజమానిని భయాందోళనకు గురిచేసింది. ఈ అత్యాధునిక సమాజంలో ఇంకా క్షుద్ర పూజలు నేపథంతో చాలా మంది ఇలాంటి దుశ్చర్యకు పాల్పడుతున్నారు. జిల్లా కేంద్రంలోని కేజీఎస్ పూల దుకాణం వద్ద అర్ధరాత్రి ఒక వ్యక్తి క్షుద్ర పూజలు చేసిన సామాగ్రిని వదిలి వెళ్లడం సీసీ ఫుటేజ్‌లో గమనించిన దుకాణ యజమానులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు అక్కడికి చేరుకొని అక్షితలు పూజ చేసిన సామాగ్రిని తీసుకొని అందుకు కారణమైన వ్యక్తిని పట్టుకొని విచారిస్తున్నట్లు స్థానిక ఎస్సై గోవర్ధన్ తెలిపారు. పూల దుకాణం మాత్రమే కాకుండా మరో ఇద్దరి స్వగృహాల వద్ద కూడా జరిగినట్లు సమాచారం. వాళ్ళందరూ ఒకే పార్టీకి చెందిన వాళ్లు కావడం గమనార్హం. ఈ సంఘటనపై పూల దుకాణ యజమాని మాట్లాడుతూ ఈ క్షుద్ర పూజలు చేసిన సామాగ్రిని మా షాప్ దగ్గర వదిలేయడం వల్ల నాకు గానీ మా కుటుంబ సభ్యులను గానీ భయాందోళనలకు గురి చేసిందన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాటుపడుతున్న వారిని పోలీసులు కఠినంగా శిక్షించాలని కోరారు.





సీసీ రోడ్ల నిర్మాణం

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలో మంగళవారం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా పెంట్లవెల్లి మాజీ సర్పంచ్ సువర్ణ రామన్ గౌడ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. పెంట్లవెల్లి మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, ఎటువంటి సమస్య ఉన్న ప్రజలు తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెంటవెల్లి మాజీ సర్పంచ్ సువర్ణ రామన్ గౌడ్, రాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు

నవతెలంగాణ-వంగూరు



హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గేటు సమీపంలో క్రూజర్ ఓవర్ స్పీడ్‌తో అచ్చంపేట నుండి కల్వకుర్తికి వెళ్తుండగా అదుపుతప్పి చెట్టుకు ఢీ కొట్టడంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకున్నది. బాటసారులు 108కు సమాచారం ఇవ్వడంతో 108 సిబ్బంది అక్కడికి చేరుకొని వైద్యం కోసం డ్రైవర్‌ను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని 108 పైలెట్ పాండయ్య, శివ తెలిపారు. డ్రైవర్ విష్ణు తలకొండపల్లి మండలానికి చెందినట్లుగా గుర్తించారు. తుఫానులో ఎవరు ప్రయాణికులు లేకపోవడంతో ప్రమాదం తప్పిందన్నారు.

అర్హులైన వారికీ రేషన్ కార్డులివ్వాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-కోడేరు

మండలంలో అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు జారీచేసి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం లబ్ధిదారులకు సహకరించాలని సీపీఐ(ఎం) కోడేరు మండల కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో మండల కమిటీ సభ్యుడు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలోని వివిధ సమస్యలపై చర్చించి తీర్మానాలు చేసినట్లు మండల కార్యదర్శి పి.నరసింహ తెలిపారు. ప్రభుత్వం తక్షణమే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీచేసి సంక్షేమ పథకాలను, ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పేద ప్రజలకు అవకాశం కల్పించాలన్నారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు ఎండీ.మాలిక్, వెంకటమ్మ, పి.రవి, నాయకులు శివశంకర వరప్రసాద్, మరాటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

వదంతులను నమ్మవద్దు : ఎస్సై

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

సోషల్ మీడియాలో గ్రామాలకు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చిన్న పిల్లలను ఎత్తుకొని పోతున్నారని వచ్చే వదంతులను నమ్మవద్దని పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తులు విచిత్రంగా ప్రవర్తించిన, అనుమానాస్పద స్థితిలో గ్రామాల్లో తిరుగుతున్న వారిని, దొంగ చూపులు చూస్తున్న వారిని గుర్తిస్తే వెంటనే గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు, ఎవరైనా వెంటనే పోలీస్ స్టేషన్‌కు తెలపాలని ఎస్సై సతీష్ కోరారు.

అదేవిధంగా సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు కానీ, ఇతరులకు ఇబ్బంది కలిగించే పోస్టులు కానీ, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే సంఘటనలకు సంబంధించిన పోస్టులు గానీ, వ్యక్తిత్వాన్ని వంగపరిచే పోస్టులు పెట్టరాదని, ఇలాంటి పోస్ట్ పెట్టిన వారిపై, ఫార్వర్డ్ చేసిన వారిపై శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సతీష్ హెచ్చరించారు.

ఎల్‌ఓసీ అందజేత



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మల్దకల్ మండలంలోని అమంవాయి గ్రామానికి చెందిన మేఘనకి మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.లక్ష50వేల రూపాయలు ఎల్‌ఓసీ లెటర్‌ను ఎం.పీ రాములు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, బీఆర్ఎస్ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, ఎంపీపీ రాజారెడ్డి, కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, ఎంపీటీసీ గోపాల్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు తూం కృష్ణరెడ్డి, వీరేష్ గౌడ్ మహేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై చట్ట ప్రకారం చర్యలు : ఎస్పీ



జోగులాంబ గద్వాల : పోలీస్ స్టేషన్ లకు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్ట ప్రకారం పరిష్కరించాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవేన్స్ డే కార్యక్రమం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిం చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఏడు మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులలో భర్త వేధింపులకు, తదితరుల వేధింపులకు సంబంధించి, దొంగతనం సంఘటన, వడ్ల వ్యాపారి రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వక పోవడంపై, భూ వివాదాలు, తదితర వాటిపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.

అమృత్ భారత్ స్టేషన్‌కు గద్వాల ఎంపిక : ఎంపీ



జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ కింద ఎంపిక కావడం శుభపరిణామమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పీ. రాములు అన్నారు. సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా 554 రైల్వే స్టేషన్‌ల పునరాభివృద్ధికి ,1500 రోడ్ ఓవర్ బ్రిడ్జీ / అండర్ పాస్‌లు పనులు ప్రారంభించగా గద్వాల రైల్వే స్టేషన్‌లో నాగర్‌కర్నూల్ ఎంపీ , గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు, రైల్వే అధికారులు పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభ దృశ్యాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ కింద గద్వాల రైల్వే స్టేషన్ ఎంపిక కావడం హర్షించదగ్గ విషయ మన్నారు. రూ.9.49 కోట్లు గద్వాల రైల్వే స్టేషన్ కు మంజూరు చేయడం పట్ల ప్రధానమంత్రికి అభినందనలు తెలిపారు. దేశంలోని 554 రైల్వేస్టేషన్లో ఎంపికైన గద్వాల రైల్వేస్టేషన్లో అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. గద్వాల రైల్వే స్టేషన్‌కు 100 ఎకరాల స్థలం ఉన్నదని, అట్టి స్థలం వృథా కాకుండా ప్రజోప యోగమైన పనులు చేయాలని రైల్వే అధికారులకు సూచించారు. గద్వాల రైల్వే స్టేషన్ ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నదని, ఇక్కడి ప్రజలు కష్టపడి పని చేస్తారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రాంత అభివృద్ధికి పని చేస్తున్నారని, తాను ఎంపీ అయ్యాక పలు అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేసినట్లు తెలిపారు. శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని 554 రైల్వేస్టేషన్లో గద్వాల ఒకటి కావడం , అభివృద్ధి జరగడం సంతోషించదగ్గ విషయమన్నారు. గద్వాల రైల్వే స్టేషన్లో 20 కొత్త రైళ్ల నడుస్తున్నాయని, ప్రతి రైలు ఇక్కడ ఆపే విధంగా రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 2013లో రాయిచూర్ లైన్ పూర్తయ్యిందని, డోన్ వరకు డబ్లింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. ఎక్కడ లేని విధంగా గద్వాల రైల్వే స్టేషన్‌కు మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ 100 ఎకరాల స్థలం ఇచ్చారని, అట్టి స్థలంలో కంప చెట్లు తొలగించి సుందర ప్రదేశంగా తీర్చిదిద్దాలని కోరారు. గద్వాల రైల్వే స్టేషన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు దాదాపు రూ.9.49 కోట్ల నిధులు కేటాయించడం పట్ల ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వికాసిత భారత్, వికసిత రైల్వే అంశంపై పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన ఉపన్యాసం, డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డివిజనల్ రైల్వే అధికారి అరుణ్ కుమార్ శర్మ మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రైల్వే స్టేషన్లలో ప్రధాన ద్వారంతో పాటు ప్రయాణ ప్రాంగణం, స్టేషన్ లోపల, పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం, ప్రయాణికులకు అణువుగా ఉండే సమాచార సూచికలు వృద్ధి చేయడం, వెయిటింగ్ హాల్స్, టాయిలెట్స్, లిఫ్ట్ లు ,ఎస్కలేటర్లు, వన్ స్టేషన్- వన్‌ప్రొడక్ట్ దుకాణాలు, ట్రాఫిక్ వసతులు, మెరుగైన లైటింగ్ , అప్ గ్రేడ్ పార్కింగ్, దివ్యాంగులకు అనుకూలమైన మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, రైల్వే స్టేషన్ మాస్టర్, ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

గట్టు : నేటి నుంచి ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ రెడ్డి , డిపార్ట్మెంట్ ఆఫీసర్ కృష్ణ వర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలకేంద్రంలో జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రంలోని మొత్తం మొదటి సంవత్సరం 323 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు మొత్తం 370 మందిపరీక్షలకు హాజరుకా నున్నారని పేర్కొన్నారు.సంక్షేమ గురుకుల పాఠశాల కేజీబీవీ , మానవపాడు గురుకుల పాఠశాల , ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నటు తెలిపారు. పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు.

పొదుపు అలవాటు చేసుకోవాలి

- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు



జోగులాంబ గద్వాల : పొదుపు చేయడాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పీ.డీ నర్సింగ రావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా చేపట్టిన 2కె రన్ కార్యక్రమాన్ని కృష్ణవేణి చౌక్ వద్ద జెండా ఊపి అయన ప్రారంభించారు. కృష్ణవేణి చౌక్ నుంచి రాజీవ్ మార్గ్ వరకు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మార్చి 2 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం అయ్యపు రెడ్డి, ఈ.డీ ఎస్.ఈ కార్పోరేషన్ రమేష్ బాబు , పశుసంవర్ధకశాఖ వెంకటేశ్వర్లు , డీ.వై.ఎస్.ఓ బీ.ఎస్ ఆనంద్, వివిధ శాఖల అధికారులు, బ్యాంక్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారెడ్డిని కలిసిన బండ్ల చంద్రశేఖర్ రెడ్డి



ధరూరు : తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్‌చైర్మన్ గా బాధ్య తలు స్వీకరించిన జిల్లెల్ల చిన్నారెడ్డిని గద్వాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం హైదరాబాదులో కలి శారు. తెలం గాణ కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ గా నియమితులైన జి. చిన్నారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా మరియు ధరూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్‌ను సందర్శించిన పీడీఎస్‌యూ నాయకులు



గట్టు : కేటి దొడ్డి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్‌ను పీడీఎస్‌యూ నాయకులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు హలీం పాషా విద్యార్థుల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు దాదాపు 630 మంది విద్యార్థులు ఉన్న మూత్రశాలలు ఆరు మాత్రమే ఉన్నాయని, అవి ఏమాత్రం సరిపడక విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నట్లు విద్యార్థులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులకు సరిపడ తరగతి గదులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థులకు డైనింగ్ హాల్ లేకపోవడంతో ఎండలో కూర్చొని భోజనం చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంట ఏజెన్సీ వారికి సూచించారు. విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలో నిర్మితమవుతుందన్నారు. విద్యార్థులు మంచిగా చదివి పాఠశాల, తల్లిదండ్రులు, గురువులతో పాటు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు అమీర్, చందు పాల్గొన్నారు.

హామీలకే పరిమితమైన.. డిగ్రీ కళాశాల



అయిజ : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు ఏండ్ల తరబడి కలగానే మిగిలిపోతోంది. అనేకమార్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఏ మాత్రం పట్టనట్లుగా వ్యవహ రిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు కమ్యూనిటీ హాల్స్, పార్టీ కార్యాలయం ఏర్పాటు పై పెట్టిన శ్రద్ధ డిగ్రీ కళాశాలపై మాత్రం చూపడం లేదన్నా విమర్శలు లేకపోలేదు. ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం 1000మంది విద్యార్థులు ఇంటర్ పూర్తి చేసుకుని డిగ్రీ చదవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్తున్న పరిస్థితి . అందులో ఎంతో మంది పేద విద్యార్థులు అధిక ఫీజులు చెల్లించలేక అనేక మంది చదువులకు దూరమవుతున్న పరిస్థితి. గతంలో ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చినప్పటికీ కళాశాలల ఏర్పాటు చేయ లేదని, పై చదువులకు తల్లిదండ్రులు పిల్లలను దూరం పంపలేక చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేస్తున్నారంటూ విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొం టున్నారు. వచ్చే 2024-25 సంవత్సరంలో అయినా అయిజ మండల కేంద్ర లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హరీష్ సోమవారం ఒక ప్రక టనలో కోరారు. డిగ్రీ కళాశాల లేక, అధిక ఫీజులు కట్టి ప్రైవేట్ డిగ్రీ కళా శాలలో చేరాల్సిన పరిస్థితి నెలకొందని పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా ఈ ప్రభుత్వాలు ఉన్నాయని విద్యార్థి, విద్యార్థినులు పేర్కొంటున్నారు.

ప్రాపర్టీ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

- ఇంటర్, పది పరీక్షలకు ప్రత్యేక బందోబస్తు
- ఎస్పీ రితిరాజ్



జోగులాంబ గద్వాల : ప్రాపర్టీ నేరాల నియంత్రణకు పోలీస్ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎస్పీ గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి గద్వాల్ సర్కిల్ పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశమై ఎన్‌బీడబ్ల్యూ ఎగ్జిక్యూట్, ఎక్సైజ్ , ఎలక్షన్స్ కేసులు, ప్రాపర్టీ కేసులపై రివ్యూ నిర్వహించి ప్రాపర్టీ నేరాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై పోలీస్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆయా ప్రాంతాలలో ప్రజలతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో బాగంగా సీసీ కెమెరాలు లేని చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఆయా ప్రాంతాలలో పెట్రో కార్స్ , ఫుట్ పెట్రోలింగ్ పెంచాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌ను పెంచి నిత్యం పాయింట్ బుక్స్‌ను చెక్ చేయలని సూచించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విజబుల్ పోలీసింగ్లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని, రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జీలు ,పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమంలో బాగంగా ఆయా షాప్స్ లలో, వ్యాపార సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేటట్లు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గద్వాల్ సర్కిల్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ లలో నమోదైన కేసులలో ఇన్వెస్టిగేషన్‌లో అలసత్వం ప్రదర్శించకుండా పారదర్శకంగా విచారణ చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయలని అన్నారు. ప్రొయాక్టీవ్ పోలీసింగ్‌తో విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల సమయంలో నమోదైన కేసులను విచారణ పూర్తి చేసి చార్జిషీట్ వేసి సీసీ మెంబర్ల పొందాలని , ఎక్సైజ్ కేసులలో ఎఫ్ఎస్ఎల్ ఫోర్ట్స్ తేపించుకొని కేసులను పూర్తి చేయాలన్నారు. ఇతర జిల్లాల, రాష్ట్రాల సంబంధించిన నిందితులను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వారిని పట్టుకొని ఎన్‌బీడబ్ల్యూలను ఎగ్జిక్యూట్ చేయాలనీ ఆదేశించారు. నేటినుంచి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలు, తరువాత జరగబోయే ఎస్ఎస్‌సీ పరీక్షలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, పేపర్స్‌ను పరీక్ష కేంద్రాలకు, తరువాత పోస్టు ఆఫీస్ కు తరలించే సమయంలో ఎస్కార్ట్, పరీక్ష కేంద్రాల వద్ద సంబంధిత అధికారులు తనిఖీలు చేసే క్రమంలో పోలీస్ సిబ్బంది ఉండాలని,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రాపర్‌గా బందో బస్తు నిర్వహించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ విసిటింగ్‌లో బాగంగా స్టేషన్ రికార్డ్స్‌ను, స్టేషన్ పరిసరాలను , పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నిర్వహి స్తున్న విధులను ఎస్పీ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ఆయా కేసులలో పట్టుబడిన వాహనాలు, తదితర ప్రాపర్టీని పరిశీలించారు. ఆయా వాహనాల వివరాలను, కేసులా స్థితిగతులను ఎస్సై పర్వతాలు ఎస్పీకీ వివరించారు. రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలలో అమలు తీరును పరిశీలించారు.స్టేషన్‌లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్‌ను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని, అయా కేసులలో పట్టుబడిన ప్రాపర్టీను కోర్టు అనుమతితో డిస్పోసల్ చేయాలని అన్నారు.ఆయా కేసులలో పట్టుబడ్డ వాహనాలను కోర్టు ద్వారా రిలీజ్ ఆర్డర్ తెచ్చుకొని వాహనాలను సంబంధికులు తీసుకెళ్లేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ఐకి సూచించారు. ఈ కార్యక్రమంలో డీ. ఎస్పీ కె.సత్యనారాయణ, గద్వాల సీఐ టాటా బాబు, ఎస్పీ సీసీ లోహిత్ కుమార్, గద్వాల్ రూరల్, గద్వాల్ టౌన్, గట్టు,ధరూర్, కేటీదొడ్డి, మల్దకల్ ఎస్ఐలు పర్వతాలు, శ్రీనివాస్, రామ కృష్ణ , విజయ్ కుమార్,శ్రీనివాస రావు , సురేష్ లు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని..

సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు



జోగులాంబ గద్వాల : చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారూ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు . మంగళవారం గద్వాల్ జిల్లా కేంద్రంలోని అక్షయ గ్రాండ్ హోటల్ వద్ద సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం అవగాహన సదస్సుకు అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సంప్రదాయ కుల వృత్తులను లాభదాయకంగా మార్చ డం, కులవృత్తి, చేతివృత్తిదారుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 18 కేటగిరీలలో పనిచేస్తున్న చేతివృత్తులపై ఆధారపడి జీవించే వారికి ఈ పథకం కింద ఆర్థికసాయం అందిస్తారన్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసి నైపుణ్యం మెరుగుదల కోసం 5 రోజుల పాటు నైపుణ్యంలో అడ్వాన్సు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో రోజుకు రూ.500ల చొప్పున స్టైఫండ్ చెల్లిస్తారని,విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులకు 5 శాతం వడ్డీతో రూ. 3 లక్షల వరకు రుణ సహాయం అందించనున్నట్లు తెలిపారు. లబ్దిదారులు తమ వివరాలను ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం, రేషన్ కార్డు వంటి ధ్రువీకరణ పత్రాలతో డాక్యుమెంట్లు, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ ఫోన్ నంబర్ జత చేసి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. పీ.ఎం విశ్వకర్మ యోజన కింద దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని విశ్వకర్మలు తయారుచేసే వస్తువులకు సరైన మార్కెటింగ్ వసతి లభించేలా ఎం.ఎస్.ఎం.ఈ కృషి చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రయో జనం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి యాదగిరి , ఎం.ఎస్.ఎం.ఈ సహాయ సంచాలకులు బీ. శ్రీధర్ , మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్ , డీ.ఆర్.డీ.ఓ. పీడీ నరసింగ రావు, డీ.ఎల్.పీ.ఓ వెంకట్ రెడ్డి, ఎల్డీఎం అయ్యపు రెడ్డి, పీఎం విశ్వకర్మ యోజన జిల్లా కో-ఒర్డినటర్ శేఖర్, సంబంధిత 18 రకాల చేతి వృత్తిదారులు , తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీగా బండారి రాజు



గట్టు : బీఎస్పీ తెలంగాణ రాష్ట్రా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా గద్వాల నియోజకవర్గంఇన్‌చార్జీగా బండారి రాజు నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లా డుతూ బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ తన కు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి పార్టీ కోసం పని చేసి బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలోని గీతం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగ శవారం సెల్ఫ్ గవర్నమెంట్ డే ను నిర్వహించారు. పాఠశాల హెడ్మాస్టర్‌గా తిరుమలేష్ , కరస్పాండెంట్‌గా దీపక్, కలెక్టర్‌గా అరుణ్ భరత్ ,ఎంఈవోగా దేవరాజ్ , పలువురు విద్యార్థులు ఉపాధ్యా యులుగా వ్యవహరించి తరగతి గదులలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విక్రమ్, వీరన్న, చంద్రకళ, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు సిలిండర్‌కు మంటలు..

- తప్పిన పెను ప్రమాదం
- ఘటన స్థలాన్ని పరిశీలించిన జెడ్పీచైర్‌పర్సన్ సరిత

గట్టు : మండలంలోని తప్పెట్ల మోర్సు గ్రామంలో తలారి బజరన్న ఇంటిలో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు చెల్లరేగాయి. ఈ సంఘటనలో ఇద్దరు మహిళలకు స్వల్పగాయాలయ్యాయి. ఇంటిలోని నిత్యావసర సరుకులు చేనేత మగ్గం కాలి బూడిదఅయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును గ్రామ ప్రజలు ఆమె వివరించారు. చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తమై మంటలు అదుపుచేసే ప్రయత్నం చేశారు. అంతలోనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారనీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన ఈ సంఘటనలో పెద్ద ప్రమాదమే తప్పిందని, ఎవరికి ఎలాంటి హాని జరగకపోవడం చాలా అదృష్టమని అన్నారు. ప్రభుత్వం తరఫున ఎలాంటి సహాయం కావాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ఆదుకుంటుందని వారికి హామీ ఇచ్చారు. ఆమె వెంబడి జిల్లా కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ బాబు, అమరవాయి కృష్ణారెడ్డి , మాల శ్రీనివాసులు, యూత్ లీడర్ కొండ పల్లి తిరుమల్, చేనుగొని పల్లి వేణు, వేణుగోపాల్, తప్పెట్ల మోరుసు మాజీ ఎంపీటీసీ ముక్కెరన్న, గద్వాల తిమ్మప్ప, మాజీ సర్పంచ్ నరసింహులు, అరగిద్ద మాజీ ఎంపీటీసీ, మహమ్మద్ అలీ, బాలకృష్ణ, మల్దకల్ మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప, పుర నాగన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర



ధరూర్ : శ్రీశైల దేవస్థానం గురువారం శివదీక్షా జ్యోతిర్ముడి సమర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. భక్తుల సౌకర్యార్థం జ్యోతిర్ముడి సమర్పించేందుగాను మంగళవారం ధరూర్ మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలోని శివస్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. మార్చి 08 మహాశివరాత్రి సందర్భంగా మండల దీక్ష, అర్ధమండల దీక్ష స్వీకరించిన భక్తులు ఈ దీక్షావిరమణ సమయంలో జ్యోతిర్ముడిని సమర్పిస్తారు. మంగళవారం తెల్లవారుజామున శివుడికి అభిషేకాలు నిర్వహించి, అనంతరం జ్యోతిర్ముడి వేసుకొని, మండల కేంద్రం నుంచి 15 మంది పాదయాత్రగా బయలుదేరగా, కర్నూలు జిల్లా ఆత్మకూరు మండలం వెంకటాపురం నుంచి శివస్వాములు, భక్తులు దాదాపు 100 మంది పాదయాత్రగా బయలుదేరారు. గ్రామంలోని పలు దేవాలయాలకు ఊరేగింపుగా తిరిగి పూజలు నిర్వహించారు.

పల్స్ పోలియోపై అవగాహన



ఊట్కూర్ : మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మార్చి మూడవ తేదీ నాలుగు ఐదవ తేదీ నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ టీచర్లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు వాలంటీర్స్ కు మంగళవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవానీ , ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పోలియో కేంద్రంలో నిర్వహించవలసిన విధులను ఇంటింటికి తిరిగి రెండు మూడవ రోజులలో టీం వారీగా పోలియో కార్యక్రమాన్ని నిర్వహించే వ్యాక్సినేటర్ విధులను ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఈశ్వరి, కవిత , అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది , వాలంటీర్స్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల ప్రారంభం



పెద్దకొత్తపల్లి : మండలంలోని జొన్నల బొగుడ గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు.. మాజీ ఎంపీటీసీ మధ్య నాయక్ సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీసీ రోడ్ల నిర్మాణం కోసం ఎస్ఆర్ జి విజిఎస్ విధుల నుంచి రూ.17 లక్షలు మంజూర య్యాయని, అట్టి నిధులతో సీసీరోడ్లు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ ఆది ధర్మేందర్, గ్రామ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్/ ధన్వాడ : ఉపాధి హామీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.మంగళవారం ధన్వాడ మండల కేంద్రంలోని నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి మైనర్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కిష్టాపూర్ నర్సరీని కలెక్టర్ తనిఖీ చేశారు. నర్సరీలోని మొక్కలను పరిశీలించి వాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకుని ప్రతిరోజు నీరు పట్టించాలన్నారు. వానాకాలం ప్రారంభం నాటికి మొక్కలు నాటే విధంగా ప్రణాళిక ప్రకారం నర్సరీ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ పనులలో భాగంగా గ్రామ సమీపంలోని ఏర్పాటుచేసిన కందకాలను కలెక్టర్ పరిశీలించారు.ఉపాధి హామీ పనులపై సమీక్షిస్తూ వేసవిలో కూలీలకు ఉపాధి కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు. ప్రతీ గ్రామంలో 150 మంది కూలీలకు పని కల్పించే విధంగా తగిన తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ మండలంలోని గోటూరు, కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల విద్యాబోధనపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారమే విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. వచ్చే నెలలో జరిగే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అవసరమైతే ప్రత్యేక తరగతులు నిర్వహించి వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సింధూజ, ఎంపీడీవో సాయి ప్రసాద్, ఉపాధి అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ దామరగిద్ద తహసిల్దార్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులు, సిబ్బందితో సమీక్షించి, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.



నారాయణపేటటౌన్‌లో..



ధన్వాడలో..



నారాయణపేటటౌన్‌లో..

గత కొన్ని నెలలుగా.. ఉప్పు నీరే దిక్కు..!

- ఆందోళనలో ఏడోవార్డు ప్రజలు
- రోగాల బారిన పడే అవకాశాలు



ఊట్కూర్ : నెలల తరబడి ఉప్పు నీళ్లు కుళాయిల్లో సరఫరా అవుతున్నాయని, దిక్కు దోచని స్థితిలో నీళ్లు పట్టుకునే పరిస్థితి ఏర్పడిందని వార్డ్ ప్రజలు వాపోతున్నారు.ఈ విషయంపై గత పాలకులు పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం సంబంధిత అధికారులు గ్రామ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సమస్య మాత్రం పరిష్కరించకపోవడంతో ఆందోళనకు గురవుతున్నామని ప్రజలు పేర్కొంటున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి .. మండలంలోని చిన్నపొర్ల గ్రామంలోని ఏడవ వార్డులో గత దాదాపు ఐదు నెలల నుంచి గ్రామపంచాయతీ సరఫరా చేస్తున్న కుళాయిల ద్వారా ఉప్పు నీళ్లు సరఫరా అవుతోంది. ఉప్పునీటిని తాగడంతో పలు రోగాల బారిన పడే అవకాశాలు లేకపోలేదని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. గతంలో మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేదని, గత ఐదు నెలల నుంచి నీరు బంద్ చేసి ఉప్పు నీటిని సరఫరా చేస్తుండటంతో నీరు తాగాలన్న వంట చేయాలన్న ఇబ్బం దిగా మారిందని, గత్యంతరం లేక ఉప్పునీటితో వంటలు చేసిన రుచిగా ఉండటం లేదని ఏడవ వార్డ్ ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామంలో జరిగే గ్రామసభలో అనేకసార్లు ఏడవ వార్డులో మంచినీటి సరఫరా జరగటం లేదని, ఉప్పు నీళ్లు సరఫరా అవుతున్నాయని సభా దృష్టికి తీసుకుని వెళ్లిన ఫలితం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామసభలో సమస్యలు వింటున్నారే తప్పా పరిష్కరించడంలో శ్రద్ధ వహించడం లేదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి మంచినీరు సరఫరా అయ్యే విధంగా చూడాలని ఏడవ వార్డు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మహాసభలను విజయవంతం చేయండి



ఊట్కూర్ : మార్చి 3,4,5 న, ఖమ్మంలో సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో నిర్వహిం చనున్న జాతీయ విలీన మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ నాయకులు కనుకప్ప కోరారు. మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జాతీయ మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమాన్ని ఐదవ వార్డులో దళిత వాడలో జరిగిన కార్నర్ మీటింగ్ లో ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, కేంద్రం అనుసరిస్తున్న రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక ఉద్యమాలు నిర్వహించేందుకు విప్లవోద్యమ బాటలో పయనించాలని, అందుకు ప్రజల సమరశీల పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకు 3విప్లవ పార్టీలు ఐక్యతతో వర్గ పోరాటాలు నిర్వహించేందుకు మహాసభలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఖమ్మంలో మార్చ్ 3 జరిగే ప్రజా ప్రదర్శన, భారీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజప్ప, లింగప్ప, కిష్టప్ప, తిప్పయ్య రాజు సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రోడ్లు ..

- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఆందోళనలో వాహనదారులు, ప్రజలు
- పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న వైనం



గట్టు : గద్వాల నియోజకవర్గంలోని రోడ్లు అధ్వానంగా మారి పలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. దీంతో వాహనదారులు, ప్రజలు పలు ఇబ్బందులకు గురైన సంఘటనలు లేకపోలేదు. పలు సందర్భాల్లో ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు లేకపోలేదు. రోడ్లను ఉద్దేశించి మంగళవారం ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ప్రధాన రోడ్లు అస్తవ్యస్తంగా గుంతల మయంగా ఉన్నాయని, ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పలు సందర్భాల్లో ప్రమాదాలు చోటుచేసుకుని చేతులు, కాళ్లు విరిగిపోయి ఆసుపత్రిపాలవుతున్నారని వాపోయారు. నాయకులు ప్రజలతో ఓట్లు వేయించుకుంటున్నారు కాని, వాళ్లకు అవసరమైన బీటీ రోడ్లు నిర్మాణం చేయడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బీ అధికారులు ఆఫీసులకే పరిమితమై అధ్వానంగా మారిన రోడ్లను పట్టించుకోవడంలేదని అన్నారు. గట్టు, దరూర్, మల్దకల్ మండలాల నుండీ గద్వాలకు అయిజాకు వెళ్ళే ప్రధాన బీటీరోడ్లు అధ్వానంగా మారాయని పలుమార్లు ధర్నాలు చేసిన, ఆదికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేకపోయిందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వమైన అధ్వానంగా మారిన రోడ్లపై చర్యలు తీసుకొని రోడ్ల నిర్మించాలని కోరారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఊట్కూర్ : మండలంలోని అవుసలోని పల్లి గ్రామంలోని ప్రాథమి కోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదిలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఇలాంటి కార్యక్ర మాలు పిల్లలకు ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి పెంపొందిస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు. హెచ్ఎంగా. రాధిక, కలెక్టర్‌గా వైశాలి, డీఈవోగా. జె కస్తూరి,ఎంఈ ఓగా నవ్యశ్రీ ఉపాధ్యా యులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యా యులు ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎండీ ఖాసీం, ఎస్.భాస్కర్, సీ. అరుణ, స్వరూపా రాణి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాగనూర్ :మండలంలోని ఉజ్జెల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా ప్రసాద్, డీఈఓగా కార్తీక్, ఎంఈఓగా తరుణ్, హెచ్ఎంగా భవాని, ముగ్గురు పీఈటీలుగా, 25 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు తమ విధులుచక్కగా నిర్వర్తించారని, అలాగే క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అరుణ, కృష్ణవేణి, మహేష్ కుమార్, భవ్య శ్రీ, రామకృష్ణ విద్యావాలంటీర్ లు సంధ్య, మంజుల పాఠశాల మాజీ ఎస్ఎంసీ చైర్మన్ మేకల నర్సింగప్ప,మాజీ సర్పంచ్ వాకిటిరాజు, మాజీ ఉప సర్పంచ్ స్వప్న, కలబంద బసవరాజు, రవి, సురేష్ , యువజన సంఘాలు పాల్గొన్నారు.

వైభవంగా మహపూజ

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని కాళికా దేవి దేవాలయ సమీపానగల శివాలయం నుండి శివ మహా పూజ ఊరేగింపు ను (శివ భక్తులు) శివ స్వాములు గణేష్ మార్గ్ నుండి పురవీధుల గుండా కలశాలతో ఊరేగింపుగా శివస్వాములు శివనా మస్మరణతో భక్తిశ్రద్ధలతో బయలుదేరి గాంధీ నగర్లోని లింగయ్య గుడి శివాలయం వరకు ఊరే గింపుగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ శివ స్వాములు కన్నా జగదీష్తదితరులు పాల్గొన్నారు.



గర్వించదగ్గ యువకుల్లో .. ఆజాద్ ఒకరు

ఊట్కూర్ : దేశం గర్వించేదగ్గ యువకుల్లో చంద్రశేఖర్ ఆజాద్ ఒకరని పీ వై ఎల్ నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ప్రజాపంథా పార్టీ గ్రామ కార్యదర్శి , పీ వై ఎల్ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు సిద్దులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . 1903 జులై 23 న అలహాబాద్‌లోని ఓ మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన అజాద్ అసలు పేరు చంద్రశేఖర్ సీతారామ్ తివారి అని, అజాద్ తల్లి అతడిని సంస్కృతంలో పెద్ద పండితుడు కావాలని కలలు గన్నారన్నారు. అయితే చదువు అబ్బకపోవడంతో తల్లిదండ్రుల ఒత్తిడి భరించలేక తన పదమూడో ఏట ముంబయికి పారిపోయి ఓ మురికివాడలో కూలి పనిచేసుకుంటూ జీవనం సాగించారన్నారు. ఇక్కడ కష్టాల కన్నా సంస్కృతం చదవడమే మేలనిపించి తిరిగి ఇంటికి చేరుకుని 1921లో పాఠశాలలో చేరారన్నారు. అదే ఏడాది గాంధీజీ చేపట్టిన సహాయనిరాకరణ ఉద్యమంలో పాల్గొని స్కూల్ ఆవరణలోనే నినాదాలు చేయడంతో పోలీసులు అరెస్టు చేసి జైలుకు తీసుకెళ్లారన్నారు పోలీసులు చంద్రశేఖర్‌ను కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరు పరిచినప్పుడు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా నా పేరు ఆజాద్, నా తండ్రి పేరు స్వాతంత్రం అని, మేము నివసించేది జైల్లో అంటూ పలికారన్నారు. దీంతో న్యాయవాది 15 రోజులు జైలు, పదిహేను కొరడా దెబ్బలు శిక్ష విధించారన్నారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో భగత్ సింగ్, రాజ్‌గురు, పండిత



రామ్‌ప్రసాద్‌లతో కలిసి పనిచేశారు. వీరి నాయకత్వంలో ఏర్పడిన హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌కు ఆజాద్ ముఖ్య వ్యూహకర్తగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జీ. గోవర్దన్ రెడ్డి, పీ.తిరుమలేష్, లొట్టి గోవిందు, నాయకులు జె.అనిల్, డీ.రవి, రంజిత్, అంజి, ఎం.అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సైన్స్ దినోత్సవం

నారాయణపేటటౌన్ : సైన్స్ దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ గ్రామంలో విద్యార్థి గోపి మంగళవారం సీవీ రామన్ చిత్రపటాన్ని చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నోబుల్ బహుమతి పొందిన సీవీ రామన్ ద్రవాలపై పడిన కాంతి కిరణాలు ఎలా పరిక్షేపం చెందుతాయో (చెదురుతాయో) తెలిపే పరిశోధన ఫలితాన్నే రామన్ ఎఫెక్ట్ అంటారు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని ,1928, ఫిబ్రవరి 28న రామన్ మొట్టమొదటిసారి ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింపచేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుందని, ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించారని పేర్కొన్నారు.1928 ఫిబ్రవరి 28న ఆయన రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొని భారతదేశంలో ప్రతి ఫిబ్రవరి 28 తేదీ జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బిజీ కనకప్ప శోభారాణి విజయ్ కుమార్ మధుసూదన్ రావు భాను ప్రకాష్ లక్ష్మణ్ శిరీష నిర్మల సురేఖ , విద్యార్థులు పాల్గొన్నారు.

భౌతికకాయాన్ని.. మెడికల్ కళాశాలకు అప్పగించాలి

- జల్లి ఉదయ్ కుమార్



తాడూరు : మరణాంతరం నా భౌతికకాయాన్ని రీసెర్చ్ స్కాలర్స్ ఉపయోగాహర్తం మెడికల్ కళాశాలకు ఇవ్వాలని తాడూరు మండలం సిరసవాడ గ్రామానికి చెందిన యువరైతు జల్లి ఉదయ్ కుమార్ తెలిపారు. ఇదే విషయం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మహిత కు అంగీకార పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో శాస్త్రవేత్తలకు అంతుచిక్కని రోగాలు వస్తున్న తరుణంలో సైన్స్ విద్యార్థులు నూతన పరిశోధనల కోసం ఇబ్బందులు పడరాదని నా శరీరాన్ని అప్పగిస్తున్నానని తెలిపారు. గతంలోనూ మా అమ్మ శరీరాన్ని సైతం మెడికల్ కళాశాలకు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.మెడికల్ కళాశాలలో వినూత్నమైన పరిశోధనలు చేయడానికి విద్యార్థులకే కాదు నిష్ణాతులైన డాక్టర్లకు సైతం భౌతికకాయం అవసరం ఉంటుందని ఆయన అన్నారు.నా శరీరం విద్యార్థులకు ఏ మేరకుఉపయోగపడిన ప్రజా సమూహానికి వైద్య పరంగా ఉపయోగపడుతుందని ఆయన దీమా వ్యక్తం చేశారు.ఆత్మ పరమాత్మ అని నమ్మే ప్రస్తుత తరుణంలో సాధారణ యువరైతు మరణాంతరం తన శరీరాన్ని ప్రయోగశాల అప్పగించడం వినూత్నమని ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

కంపచెట్లు తొలగింపు

బిజినేపల్లి : ప్రతిఏట శివరాత్రికి జరిగే గట్టు మల్లయ్య జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా రోడ్డుకు ఇర వైపుల అడ్డంగా ఉన్న కంపచెట్లను మంగళవారం తొలగించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్లు తెలిపారు. నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సావేటర్ సాయంతో కుమ్మెర గట్టు మల్లయ్య జాతరకు ఉమ్మడి జిల్లా నుంచి వేలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇక్కట్లు లేకుండా మల్లయ్య బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు ప్రధాన రోడ్డు మార్గాలైన కారుకొండ, గుడ్లనర్వ, కుమ్మెర గ్రామాల మధ్య ఉన్న రోడ్లకు, మల్లయ్య గట్టుకు వెళ్ళే దారిలో ఉన్న కంపచెట్లను, రాళ్ళను తొలిగించినట్లు తెలిపారు. అలాగే జాతరకు వచ్చే ప్రజలకు తాగునీరు. నీడ వసతి, ఇతరతర అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వారి వెంట కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మిద్దె మల్లేష్, మాజీ సర్పంచ్ మిద్దె బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

